ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల జిల్లా వార్తలు

5★★★

శనివారం 4 జనవరి 2025

చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే చర్యలు - ఎస్పీ అఖిల్ మహాజన్ 8

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి జిల్లా వ్యాప్తంగా వేడుకలు 8

న్యూస్ బాక్స్

పీహెచ్‌సీ తనిఖీ

తంగళ్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎంజిలా శుక్రవారం తనిఖీ చేశారు. హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాంపై సమీక్షించారు. డాక్టర్ స్నేహ ఉన్నారు.

అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో శుక్రవారం మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రవీన్ కుమార్ చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీలో భాగంగా మానసిక పరిస్థితులు, చట్టపరమైన అంశాలపై వివరించారు.

త్వరలో చీరల తయారీ ఆర్డర్లు

సిరిసిల్ల రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు త్వరలోనే చీరల తయారీ ఆర్డర్‌లను అందించనుందని, సంక్షేమ పథకాలను మరమగ్గాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సిరిసిల్ల చేనేత జౌళిశాఖ ఏడీ సాగర్ కోరారు. జిల్లా కేంద్రంలోని గణేష్‌నగర్‌లో శుక్రవారం మైండ్‌కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నేతన్నలకు మనోవికాస సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలోని డ్వాకా మహిళలకు చీరల పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంవత్సరానికి రెండు చీరల పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఆ అర్డర్‌లను త్వరలోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు అందిస్తుందన్నారు. సైకాలజిస్ట్ పున్నంచందర్, పరిశ్రమల యాజమానులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ

సిరిసిల్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): టెక్స్‌మో సంస్థకు చెందిన 2025 డైరీని కాంగ్రెస్ సిరిస్లిల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శుక్రవారం సిరిసిల్ల మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బాస్కర్, న్యాయవాది శాంతి ప్రకాష్ శుక్లా, నారాయణ ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల.. గుర్తులు వచ్చేశాయ్



- సర్పంచులకు 30.. వార్డు సభ్యులకు 20
- నోడల్ అధికారుల నియామకం
- 2268 పోలింగ్ కేంద్రాలు
- మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు
- జిల్లాలో 260 సర్పంచ్, 2268 వార్డు సభ్యుల స్థానాలు

ఎన్నికల గుర్తులు ఇలా?

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యుల అభ్యర్థులకు 20 గుర్తులను కేటాయించారు. సర్పంచులకు సంబంధించి పింక్ కలర్ బ్యాలెట్ పత్రం, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాన్ని సిద్ధం చేస్తున్నారు. సర్పంచుల ఎన్నికల గుర్తుల్లో ఉంగరం, కత్తెర, ఫుట్‌బాల్, బ్యాట్, బ్యాట్స్‌మెన్, స్టంప్స్, లేడీస్ పర్స్, టీవీ రిమోట్, టూత్ పేస్ట్, పాన్, చెత్తడబ్బా, బెండకాయ, కొబ్బరి చెట్టు, వజ్రం, నల్ల బోర్డు, బకెట్, డోర్ హ్యాండిల్, చేతికర్ర, మంచం, బిస్కెట్, వేణువు, జల్లెడ, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, పడవ, చైన్, చెప్పులు, గాలిబుడగ వంటివి ఉన్నాయి. వార్డు సభ్యులకు సంబంధించి పొయ్యి, స్టూల్, బీరువా, గ్యాస్ సిలెండర్, గౌన్, ఈల, కుండ, గరాట, ముకుడు, డిష్ ఎంటీనా, ఐస్‌క్రీమ్, గాజు గ్లాస్, పోస్ట్ డబ్బా, కవర్, కటింగ్ ప్లేయర్, హాకీ, కర్రబంతి, నైక్ టై, విద్యుత్ స్తంభం, షటిల్, గుర్తులు కేటాయించారు. గుర్తుల్లో కొన్ని గుర్తుంచుకోవడం కష్టమే అన్నట్లు భావిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పంచాయతీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఓటరు జాబితా విడుదల, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయడం వంటివి పూర్తయ్యాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది నియామకం చేపట్టారు. తాజాగా గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తులను ప్రకటించింది. బ్యాలెట్ ముద్రణకు జిల్లా స్థాయిలో సన్నాహాలు కూడా చేస్తున్నారు. సర్పంచులు, వార్డు సభ్యుల నామినేషన్లు ప్రారంభమయ్యే నాటికి 50 శాతం బ్యాలెట్ పేపర్లు ముద్రించే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇందుకోసం కలెక్టర్ నోడల్ అధికారులను నియమించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 సర్పంచుల స్థానాలకు, 2268 వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియకు ఈ నెలలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రకటన రావడంతోనే ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్ని కల గుర్తులు కూడా రావడంతో జిల్లాలోని పల్లెల్లో హడావుడి పెరిగింది.

3.46 లక్షల మంది పంచాయతీ ఓటర్లు

పంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేస్తున్నారు. అంతకుమించి ఓటర్లు ఉంటే రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. 200 మంది ఓటర్లు ఉన్న చోట ఒక ప్రీసైడింగ్ అధికారి ఒక పోలింగ్ అధికారి ఉంటారు. 201 నుంచి 400వరకు ఒక ప్రీసైడింగ్ అధికారి ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 వరకు ఉంటే ప్రీసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమిస్తున్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల ప్రక్రియను కూడా పూర్తి చేశారు. జిల్లాలో 200 మంది ఓటర్లు ఉన్నవి 1734 పోలింగ్ కేంద్రాలు, 400 ఓటర్ల వరకు ఉన్నవి 468 పోలింగ్ కేంద్రాలు, 650 ఓటర్ల వరకు ఉన్నవి 76 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 260 గ్రామ పంచాయతీల్లో 2268 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే గతేడాది సెప్టెంబరులోనే గ్రామ పంచాయతీ ఓటర్ల లెక్కను తేల్చి జాబితాలను వెల్లడించారు. జిల్లాలో 12 మండలాలు, 260 గ్రామ పంచాయతీల పరిధిలో 3 లక్షల 46 వేల 259 ఓటర్లు ఉన్నట్లు లెక్కతేల్చారు. ఇందులో పురుషులు 1,67,686 మంది, మహిళలు 1,78,553 మంది ఉన్నారు. 20 జెండర్ల ఓట్లు ఉన్నాయి. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా ప్రకారం ఈ సారి 33 వేల 765 ఓటర్లు పెరిగారు. గత ఎన్నికల్లో 3,12,494 మంది ఓటర్లు ఉన్నారు.

మిగతా 8వ పేజీలో

జిల్లాలో పురుషులు, మహిళల ఓట్లు

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
బోయినపల్లి	14681	15595	30276
చందుర్తి	13220	14394	27614
ఇల్లంతకుంట	19391	20512	39903
గంభీరావుపేట	17543	18639	36183
కోనరావుపేట	16795	17666	34461
ముస్తాబాద్	18529	19613	38142
రుద్రంగి	6234	7006	13243
తంగళ్లపల్లి	18372	19432	37804
వీర్నపల్లి	5713	5836	11549
వేములవాడ	8877	9296	18189
వేములవాడరూరల్	8914	9699	18613
ఎల్లారెడ్డిపేట	19417	20865	40282
మొత్తం	167686	178553	346259
			థర్డ్‌జెండర్ 20

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి



కలెక్టరేట్‌లో నివాళి అర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అధికారులు

సిరిసిల్ల కలెక్టరేట్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే ఆద్యురాలిగా నిలిచారని, సమానత్వం కోసం పోరాడారని వివరించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి జువాలజీ సబ్జెక్టు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు కావలెనని పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా దరఖాస్తులను కళాశాలలో అందించాలని, 8న ఇంటర్వ్యూకు హాజరుకావాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇల్లంతకుంట, జనవరి 3(ఆంధ్రజ్యోతి) మండలకేంద్రంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సెస్ ఏఈ నగేష్ తెలిపారు. ఇల్లంతకుంట, సోమారంపేట, అనంతగిరి, పెద్దలింగాపూర్ , చీర్లవంచ, రాంచంద్రాపూర్, రహీంఖాన్‌పేట, కందికట్కూర్ 33 కేవీ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా?



హాస్టల్‌లో పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

వేములవాడ టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ బీసీ సంక్షేమ హాస్టల్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్‌లోని విద్యార్థుల వసతిగదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూమ్, కిచెన్ గదిని పరిశీలించారు. డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

సిరిసిల్ల టౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీ యాక్ట్ 1994 రూల్స్ 1996 అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో పీసీపీఎన్‌డీటీ సర్టిఫికెట్లలో తప్పనిసరిగా రేడియాలజిస్ట్ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్‌లపై రూ.10వేల జరిమానాతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పీవోఎంసీహెచ్ డాక్టర్ అంజలి అల్ఫ్రెడ్, జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, గైనకాలజిస్ట్ శోభరాణి, డీపీఆర్వో శ్రీధర్, లీగల్ అడ్వయిజర్ శాంతిప్రకాష్ శుక్ల, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతోజు భాస్కర్, సభ్యులు ఝాన్సీలక్ష్మి, రామానుజమ్మ, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, బాలయ్య పాల్గొన్నారు.

డ్రైవింగ్‌లో మెళకువలు తెలుసుకోవాలి

సిరిసిల్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్‌లో మెళకువలు తెలుసుకోవాలని, రవాణా శాఖ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల అసిస్టెంట్ ఎంవీఐ రజనీదేవి తెలిపారు. శుక్రవారం సిరిసిల్లలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రమ్య, సౌమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

అనంతారం ప్రాజెక్టులోకి నీటి విడుదల

ఇల్లంతకుంట, జనవరి 3 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని అనంతారం ప్రాజెక్టులోకి అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేశారు. అన్నపూర్ణ రిజర్వాయర్ సర్ఫేస్ గేట్ల ద్వారా 20క్యూసెక్కుల నీటిని శుక్రవారం వదిలారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు కేతిరెడ్డి నవీన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ముత్తరెడ్డి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

అప్రోచ్ రోడ్ల పనులను ప్రారంభించాలి



అప్రోచ్ రోడ్డును పరిశీలిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి /రుద్రంగి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రహదారిని అనుకొని ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. రుద్రంగి మండల కేంద్రంలోని కోరుట్ల - వేములవాడ ప్రధాన రహదారిని అనుకొని ఉన్న అప్రోచ్ రోడ్లను శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 అప్రోచ్ రోడ్లకు నిధులు మంజూరైనట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సరెడ్డి, మాడిశెట్టి అభిలాష్, ఇప్ప మహేష్, పల్లి గంగాధర్, లింగం పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలో ప్రహ్లాద పర్వతంపై వెలిసిన లక్ష్మీనర్సింహస్వామిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు ఆలయ చైర్మన్ కామిరె శంకర్ జ్ఞాపిక అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సరెడ్డి పాల్గొన్నారు.

చందుర్తి: మండలం సనుగుల గ్రామంలోని శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజుల స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ మాట్లాడుతూ గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఈవో బదిలీ

● వేములవాడ ఈవో వినోద్‌కు అదనపు బాధ్యతలు



రామకృష్ణారావును సత్కరిస్తున్న దేవస్థానం సిబ్బంది

మల్యాల, జనవరి 3(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం ఈవో ఎం.రామ కృష్ణరావు బదిలీ అయ్యారు. సికింద్రాబాద్ లోని గణేశ్ టెంపుల్ ఈవోగా బదిలీ చేస్తూ దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్ కె.జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. దేవాదాయశాఖలో ఆర్‌జేసీగా కూడా అదనపు బాధ్యతలు చూస్తున్న రామకృష్ణారావుకు ఇటీవల దేవాదాయశాఖ తరుపున ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు అవడం, కొండగట్టు దూరం కావడంతో బదిలీ చేసినట్లు తెలుస్తోంది. రామకృష్ణారావు కొండగట్టులో ఈవోగా ఆగస్టు 1న బాధ్యతలు చేపట్టి కేవలం అయిదు నెలలు మాత్రమే విధులు నిర్వహించారు. ఈ కాలంలో దేవస్థానం పరిధిలో అభివృద్ధి, పాలనలో, సిబ్బంది విధుల నిర్వహణలో పారదర్శకతకు కృషి చేశారు. రామకృష్ణారావు స్థానంలో కొండగట్టుకు వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో కె.వినోద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

● బదిలీ అయిన ఈవో రామకృష్ణారావు శుక్రవారం దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు సత్కరించారు. అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించిన అనంతరం సత్కరించారు. ఆయన అం దించిన సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేజర్ టెంపుల్స్ జేఏసీ నాయకుడు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, పర్యవేక్షకులు హరిహరనాథ్, అశోక్, రాములు ప్రధానర్చ కులు రామకృష్ణారావు, అర్చకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత



భవనం పక్కనున్న బాత్‌రూం గోడను కూల్చుతున్న రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది

కరీంనగర్ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో సర్వే నంబర్ 765లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఆక్రమ కట్టడానిన రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది శుక్రవారం తొలగించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం ఆర్డీవో మహేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఇందులో బాగంగా 628 సర్వే నంబర్‌లో హద్దులను ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కాగా 765 సర్వే నంబర్‌లో స్థానికుల ఫిర్యాదు మేరకు సర్వేయర్ సంతోష్, ఆర్ఐ వాస్తవిక్, పంచాయతీ కార్యదర్శి హిదైతుల్లా మోఖాపై వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బాత్రూం గోడను కూల్చివేశారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

● రెండు మొరం ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

మెట్‌పల్లిటౌన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక టిప్పర్‌ను, రెండు మొరం ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద రాత్రి సమయంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను, మొరం తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మెట్‌పల్లి మం డలం ఆత్మనగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలించడానికి వినియోగిస్తున్న జేసీ బీని పట్టుకున్నట్లు తెలిపారు. యజమానిపై ఎస్ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





రేకుర్తిలోని అంధుల పాఠశాల

చీకటి జీవితాల్లో వెలుగుబాట

కంప్యూటర్ నేర్చుకుంటున్న అంధ విద్యార్థులు

● కరీంనగర్‌లో 82 మందితో అంధుల పాఠశాల

● విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రత్యేక బోధన

● నేడు బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ జయంతి

భగత్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): చూపులేనిదే ప్రపంచం చీకటిమయం... అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ బ్రెయిలీ ఎంతో కృషి చేశారు. ఆయన రూపొందించిన లిపి ద్వారా అంధులు నేడు ప్రపంచాన్ని వీక్షించ గలుగుతున్నారు. ఆ బాటలోనే కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన అంధుల పాఠశాల వారు జీవితంలో ఎదిగేలా తోడ్పాటును అందిస్తోంది. బ్రెయిలీ లిపి సృష్టకర్త లూయిస్‌బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం జీవితాన్ని అర్పించిన మహానుభావుడు. అంధుల సేవలకు ప్రతిక, అంధులు చదువుకునేందుకు వీలుగా బ్రెయిలీ లిపిని అవిష్కరించి విప్లవాత్మకమార్పులకు బ్రెయిలీ స్వీకారం చుట్టారు. 1809 జనవరి 4వ తేదీన ఫ్రాన్స్ లోని కూప్రే గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన లూయిస్ మూడు సంత్సరాల వయస్సులో ప్రమాదంలో కంటిచూపును కోల్పోయారు. రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్‌బ్లైండ్‌యూత్‌లో చేరి విద్యాభ్యాసం కొనసాగించి అంధులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బ్రెయిలీ లిపిని 1824 సంవత్సరంలో అవిష్కరించారు. ప్రత్యేకమైన అక్షరమాలతో అక్షరాలు, అంకెలు, ఇతర చిహ్నాలు అందించి అంధులకు తాము చదువగలం, రాయగలం అనే స్వేచ్ఛను ప్రసాదించారు. బ్రెయిలీ లిపి ద్వారా సంగీత నోటేషన్లు, గణిత సూచనలు, శాస్త్రీయ సమాచారాన్ని అంధులు నేర్చుకుంటున్నారు. విద్యావ్యవస్థలో బ్రెయిలీలిపి వారి ఆలోచనలను వ్యక్తపరచడానికి దోహదం చేసింది.

● కరీంనగర్‌లో అంధుల పాఠశాల

కరీంనగర్ జిల్లా కేంద్రంలో 1981లోనే అంధుల పాఠశాలను నెలకొల్పి ఈ ప్రాంత అంధ విద్యార్థులకు విద్యాభ్యాసం చేయిస్తున్నారు. 1996 సంవత్స రంలో పూర్తి స్థాయిలో ప్రత్యేకమైన రెసిడెన్షియల్ పాఠశాలగా మార్పుచెంది. ఆ తర్వాత రేకుర్తిలో 2013 సంవత్సరంలో సొంత భవనాన్ని సమకూర్చి అంధ విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఈ పాఠశాలలో 82 మంది విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వతరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరి చదువుకు ఆటంకం రాకుండా ప్రభుత్వం అన్ని వసతులు కల్పించింది.

విద్యార్థులే ప్రపంచం



కరీంనగర్ అంధుల పాఠ శాలలో 82మంది విద్యార్థు లకు 32మంది బాలికలు, 50మంది బాలురు విద్యా భ్యాసం చేస్తున్నారు. విద్యా ర్థులే ప్రపంచంగా వారికి ఏలోటు రాకుండా మామలుగానే విద్యా బోదన చేస్తున్నాం. విద్యార్థులు చురుకుగా ఉంటూ అన్ని విషయాలపై ఆసక్తి చూపిస్తుంటారు. సాధారణ విద్యార్థుల మాదిరిగానే విద్యను కొనసాగిస్తున్నారు.

- బాస నర్మద, పాఠశాల ప్రిన్సిపాల్

● ఉన్నత చదువే లక్ష్యం



ఉన్నత చదువే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఉపాధ్యాయులు బోధించిన అంశాలపై పట్టు సాధించి ముందుకు వెళ్తున్నాం. సంగీతం పై పట్టు సాధించడంతో పాటు, కంప్యూటర్ విషయ పరి జ్ఞానాన్ని సొంతం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా చదువుకుంటున్నాం.

- కళ్యాణం తిరుమల, 8వ తరగతి

అంధులకు ప్రపంచాన్ని చూపిన మహాత్ముడు



బ్రెయిలీ లిపి చదువుతున్న అంధుడు

జగిత్యాల అర్బన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): చూపు లేక ప్రపంచాన్ని చూడలేని అంధులకు ఆరు చుక్కల భాషలో ప్రపంచాన్ని చూపిన మహాత్ముడు లూయిస్ బ్రెయిలీ. నేడు అనేక మంది అంధులు ఉద్యోగాలు చేస్తూ తమ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారంటే దానికి బ్రెయిలీ రూపొందించిన లిపి కారణం

దారి చూపిన మహానుభావుడు



లూయిస్ బ్రెయిలీ తయారు చేసిన బ్రెయిలీ లిపి నేడు నాతో పాటు అనేక మంది అంధులకు దారి చూపింది. కంటి చూపు లేకపోయినా చదువుకుని ఈరోజు ఉద్యోగం చేస్తూ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నామంటే దానికి ఆ మహానుభావుడే కారణం. రెండు శతాబ్దాలు దాటినప్పటికీ ఆయన ఇచ్చిన ఈ ఆధారంతో ప్రపంచంలోనే అనేకమంది అందువులు చదువుకోవడంతో పాటు ఉన్నత స్థాయి ఉద్యోగాలు కూడా చేస్తున్నారు.

- గందారపు రాజు, జూనియర్ అసిస్టెంట్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీస్

ఆయనను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా



అంధకారంతో సాగుతున్న బతుకులకు దారి చూపిన మహానుభావుడు లూయిస్‌బ్రెయిలీ. ఆ యన జన్మదినం సందర్భంగా ఆయనను స్మరిం చుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రపం చంలోనే కోట్లాది మంది అంధులకు నాడు దారి చూపి ఈరోజు ఉన్నత స్థాయిలో ఉండటానికి కారణమైన లూయిస్ బ్రెయిలీని మరిచి పోము.

- బాల శంకర్, జూనియర్ అసిస్టెంట్, ఇరిగేషన్

అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

● మెట్‌పల్లి అటవీ రేంజర్ అధికారి షౌకత్‌అలీ



పాటిమీదితండాలో కబ్జాకు గురైన అటవీభూమిని పరిశీలిస్తున్న అధికారులు

మెట్‌పల్లిరూరల్, జనవరి, 3(ఆంధ్రజ్యోతి) : అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి అటవీ రేంజర్ అధికారి షౌకత్‌అలీ హెచ్చరించారు. మండలంలోని రంగారావుపేట బీట్ కంపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్న పాటిమీదితండా గ్రామ శివారులో అటవీ భూమిని చదును చేస్తూ కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు వచ్చిన సమాచారంతో ట్రాన్స్‌కో మెట్‌పల్లి ఏడీఈ మనోహర్‌తో కలిసి సందర్శించారు. అటవీ భూమిలో ఏర్పాటు చేసిన కరెంట్ స్తంభాలు, విద్యుత్ తీగలను తొలగించారు. అటవీ భూమిలో కరెంట్ స్తంభాలు ఏర్పాటు వారిని విచారించారు. అనంతరం ఆత్మకూర్ గ్రామంలో చుట్టుఉన్న గ్రామస్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఆత్మకూర్, రంగరావుపేట, పాటిమీదతండా గ్రామాల్లో సుమారు వందల ఎకరాల అటవీ భూమిని చదును చేసి ఆక్రమిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాన్ని కబ్జా చేసి వ్యవసాయ భూములుగా మార్చడంతో అడవీ జంతువులు, చిరుతపులి సంచరిస్తుందని, అటవీ భూములు, చెట్లను కాపాడేందుకు గ్రామాల మధ్య సరిహద్దులను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలోకి చొరబడి అక్రమంగా భూముల కబ్జాలకు పాల్పడేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తిరిగి వాటిని స్వాధీనం చేసుకునేందుకు దృష్టి సారిస్తామన్నారు. అటవీ భూమి సర్వే చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కిరణ్‌కుమార్, అనిల్, రాజు, అటవీ సెక్షన్ అధికారులు చైతన్యశ్రీ, అరుణ్‌కుమార్, బీట్ అధికారులు సత్తార్, శివరాజ్, అధికారులు, సిబ్బంది, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో యువకుడి మృతి

● బంధువుల ఆందోళన



శ్రావణ్(ఫైల్)

పెద్దపల్లిటౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం యువకుడి మృతిపై బంధువులు ఆందోళనకు దిగారు. కమాన్‌పూర్ మండలం పేరపల్లికి చెందిన అమృత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు ఆకుల శ్రావణ్ (26) గురువారం జ్వరంతో బాధపడుతూ సదరు ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చాడు. డాక్టర్ పరీక్షలు చేసి ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్నాయంటూ జాయిన్ చేసుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తరువాత శ్రావణ్ మృతి చెందాడు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే చనిపోయాడని, హెవీడోస్ ఇచ్చాడని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులతో డాక్టర్ చర్చలు జరపడంతో ఆందోళన విరమించి అంబులెన్స్‌లో మృతదేహాన్ని పేరపల్లికి తరలించారు. మృతుడికి ఇంకా పెళ్లి కాలేదు. ఈ ఘటనపై పోలీసులకు ఏలాంటి ఫిర్యాదు అందలేదు.

ప్రమాదవశాత్తు నేతకార్మికుడి మృతి

సిరిసిల్ల క్రైం, జనవరి 3(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌లో కళ్యాడపు సుభాష్(63) అనే నేత కార్మికుడు ప్రమాదవశాత్తు శుక్రవారం తెల్లవారుజామున మురికికాలువలో పడి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం... బెల్లంపల్లిలోని రడగపాల బస్తీకి చెందిన సుభాష్ కొంతకాలం క్రితం సిరిసిల్లకు వలసవచ్చి పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుమారులందరూ హైదరాబాద్‌లో ఉండగా భార్య బెల్లంపల్లిలో ఉంటోంది. సుభాష్ ఒక్కడే సిరిసిల్లకు వచ్చి పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు మురికికాలువలో పడి మృతిచెందాడు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సుభాష్ కుటుంబసభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

జ్యోతినగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : రాజీవ్ రహదారి పక్కన ఉన్న ఎన్టీపీసీకి చెందిన పది మోగా వాట్ల సోలార్ ప్లాంట్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ప్లాంటులోని ఇన్వర్టర్ గదిలో బ్యాటరీ పేలడంతో మంటలు లేచాయి. వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. సీఐఎస్ఎఫ్‌కు చెందిన అగ్నిమాపక విభాగం సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. అగ్ని ప్రమాదం వల్ల సోలార్ ప్లాంట్‌లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు.. కేసు నమోదు

సిరిసిల్ల క్రైం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వాట్సాప్ గ్రూపుల్లో ఒక వర్గానికి చెందిన వారిని కించపరిచి ప్రజల మధ్య రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన సిరిసిల్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌పై శుక్రవారం కేసు నమోదుచేశామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు మాను కోవాలని గ్రూపులలో అనవసర మెస్సేజ్‌లను పోస్ట్ చేయరాదని పేర్కొన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినా, ఎవరో పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భూ కబ్జా కేసులో నిందితుడి కస్టడీ

కరీంనగర్ క్రైమ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తప్పుడు పత్రాలు సృష్టించి రేకుర్తిలోని సర్వే నంబర్ 74లో ఎకరం భూమి ఆక్రమించిన భూ ఆక్రమణదారు అబ్దుల్ అజీజ్‌ను కొత్తపల్లి పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకున్నారు. నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే కాక, బాధితుడి భూమి ఆక్రమణకు పాల్పడ్డ అబ్దుల్ అజీజ్‌ను గత నెల 26వ తేదీన అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకు విచారణ కోసం కోర్టు ద్వారా 24గంటల పోలీసు కస్టడీకి తీసుకున్నామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న అబ్దుల్ అజీజ్ నుంచి మరింత విలువైన సమాచారం సేకరించేందుకు అతని ఇంటిలో సోదాలు నిర్వహించిన కొత్తపల్లి పోలీసులు పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కరీంనగర్ రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకులాల్లో ఐదోతరగతి ప్రవేశపరీక్షల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాలతి శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగోతరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఇందుకోసం కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బర్త్‌సర్టిఫికేట్, ఫొటోలు, సంతకం, ఆధార్ కార్డు, నాలుగోతరగతి బోనఫైడ్ సర్టిఫికెట్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిబ్రవరి1వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉందని, టీజీసీఈటీ. సీజీజీ.జీవోవీ.ఇన్‌లో అనే వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

వెల్గటూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన బాలాస్తి గంగాధర్ (43)అనే వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంగాధర్ కొన్ని రోజులుగా దృష్టి లోపంతో బాధ పడుతున్నాడు. తన సొంత పనులు కూడా చేసుకోలేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో మనో వేదనకు గురైన గంగాధర్ జీవితంపై విరక్తి చెంది ఈ నెల 1న పురుగుల మందుతాగాడు. గమనించిన కుటుంబీకులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. గంగాధర్ తండ్రి భీమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

నగరంలో కోతుల బెడద



● విద్యార్థులపైకి వచ్చిన వానరాల గుంపు

● భయంతో భవనం పైనుంచి దూకిన దన్గర్‌వాడి విద్యార్థి, తీవ్రగాయాలు

● కోతుల బెడదను నియంత్రించేందుకు చర్యలు-కమిషనర్



ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విద్యార్థి

కరీంనగర్ క్రైం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో కొతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతున్నది. కోతులు గుంపులుగుంపులుగా ఇళ్లలోకి, పాఠశాలలు, దుకాణాల్లోకి చొరబడుతున్నాయి. కరీంనగర్ జ్యోతినగర్‌లోని ప్రభుత్వ దన్గర్‌వాడి హైస్కూల్‌లో గురువారం మధ్యాహ్నం కోతుల గుంపు విద్యార్థులపైకి రావటంతో ఒక్కసారిగా చెల్లాచెదురుగా పరిగెత్తారు. ఈ సందర్భంలో ఎనిమిదోతరగతి విద్యార్థి(14) భయంతో పాఠశాల భవనం మొదటి అంతస్థు నుంచి కిందకు దూకగా అతని రెండు కాళ్లు విరిగిపోవటమే కాకుండా నడుం భాగంలో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. దన్గర్‌వాడి ప్రభుత్వ హైస్కూల్‌లో చాలాకాలంగా కోతుల బెడదతోపాటు కుక్కల బెడద కూడా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమోద తెలిపారు. కోతుల గుంపు దాడితో విద్యార్థికి తీవ్రగాయాలైన సంఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారికి రాతపూర్వ కంగా సమాచారం అందిచామని ఆమె తెలిపారు.

కోతుల తరలింపునకు ఖరారుకాని టెండర్...

గతంలో కోతుల బెడదపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదుచేస్తే కొద్దిరోజులు కోతులను పట్టుకుని దూరప్రాంతానికి, అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి వదిలిపెట్టారు. నగరంలోని కోతుల బెడదను నియంత్రించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కోతులను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టేందుకు ఆరు నెలల కిందట టెండర్లు పిలిచి నేటికీ ఖరారు చేయలేదని కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ వాపోయాడు. తాను కూడా పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నాడు. రోజురోజుకు కోతుల బెడద తీవ్రమవుతుందని డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుని వెంటనే టెండర్‌ను ఖరారు చేసి కోతుల తరలింపు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ జితేందర్ డిమాండ్ చేస్తున్నారు.

పాఠశాలలకు కొండముచ్చుల పంపిణీ

కరీంనగర్‌లోని దన్గర్‌వాడి ప్రభుత్వ స్కూల్‌లో కోతుల గుంపు భయంతో భవనంపై నుంచి దూకిన విద్యార్థికి తీవ్రగాయాలైన ఘటనపై మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. నగరంలోని ప్రతీపాఠశాలలో కోతుల బెడదను నియంత్రించేందుకు కొండముచ్చులను పంపిణీ చేస్తామని ప్రకటించారు. కోతుల బెడద తీవ్రంగా ఉన్న కాలనీలు, డివిజన్లలో కోతులను పట్టుకుని అడవిలో వదిలిపెడుతూ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోతులను పట్టుకునేందుకు టెండర్లు పిలిచేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. కోతులకు తినుబండారాలు, ఇతర ఆహారం అలవాటు చేయవద్దని మున్సిపల్ కమిషనర్ సూచించారు.

- మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో పదిమంది విద్యార్థులు డీబార్

గణేశ్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డ పదిమంది విద్యార్థులను శుక్రవారం డీబార్ చేసినట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్‌లోని అపూర్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, శివాని డిగ్రీ కళాశాలలో ఇద్దరు, శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో ఒకరు, పెద్దపల్లిలోని డిగ్రీ కళాశాలలో ఒకరు, ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఒకరు, కరీంనగర్‌లోని కిమ్స్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు డీబార్ అయినట్లు తెలిపారు.

నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

ముత్తారం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ హైవే పనులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. సంబంధిత గుత్తేదారులు ఇష్టారీతిలో చేస్తున్నారని, గతంలో ఇచ్చిన మ్యాపు ఒకచోట ఉండగా.. పనులు మరొకచోట చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పోతారం, ఖైదంబండ గ్రామాల్లో పనులను శుక్రవారం రైతులు అడ్డుకోగా తహసీల్దార్ సుమన్, ఎస్సై నరేష్‌లు వచ్చి రైతులతో మాట్లాడారు. సర్వేయర్‌ను పిలిపించి మ్యాపులో ఉన్నచోట పోలీసుల ఆధ్వర్యంలో ట్రెంచ్ చేయించారు. భవానీప్రసాద్, రాజబాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

బీసీలపై గతంలో లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు?

- మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు


మాట్లాడుతున్న గోనె ప్రకాశ్‌రావు

సుభాష్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కవితకు బీసీలపై గతంలో ఎన్నడూ లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు పుట్టుకు వచ్చిందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఎంత బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించారని ప్రశ్నించారు. మొదటి సారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు కేబినెట్‌లో అసలు మహిళలే లేరని అన్నారు. బీసీలపై కవిత మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. అలాంటి వారు సావిత్రిబాయి పూలే జయంతి రోజు ధర్నా చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. జైలుకు వెళ్లిన వారంతా ముఖ్యమంత్రులు అవుతారన్న ఆశతో కవిత కూడా తన ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. అయితే తన అన్ననే తనకు పోటీగా వస్తున్నాడనే సమాచారం తనకు ఉందన్నారు. అసెంబ్లీలో బీసీ ఎమ్మెల్యేలు, శాసన మండలిలో బీసీ ఎమ్మెల్సీలు బీసీ అంశంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు అప్పులు వారసత్వంగా ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు కొద్ది రోజులు పనిచేసే సమయాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలన్నారు. మెట్రో సేవలను షామీర్‌పేట వరకు పొడగించడం అభినందనీయమని అన్నారు. మంచిర్యాల నుంచి బసంత్‌నగర్‌కు నేరుగా రోడ్డు నిర్మాణం చేయడం వల్ల కరీంనగర్‌కు రావడానికి రాను పోను 36 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు.

ఖని కూరగాయల మార్కెట్‌లో రైతుల ఆందోళన

- హమాలీలు కూరగాయలను దొంగిలిస్తున్నారని ఆరోపణ


నిరసన తెలియజేస్తున్న రైతులు, వ్యాపారులు

కళ్యాణ్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌కు తీసుకువచ్చిన కూరగాయలను హమాలీలు బస్తాల నుంచి దించేటప్పుడు దొంగిలిస్తున్నారంటూ శుక్రవారం గోదావరిఖని రైతులు బైఠాయించారు. మార్కెట్‌కు తాము తీసుకువచ్చిన బస్తాల నుంచి కూరగాయలు దొంగిలించి హమాలీ కార్యాలయంలో పెట్టుకుంటున్నారని రైతులు ఆరోపించారు. హమాలీలు దాచి పెట్టిన కూరగాయాలను తీసుకువచ్చి రోడ్డుపై పారబోశారు. ఆందోళనలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, రైతులు, ఆసాములు, హోల్‌సేల్ వ్యాపారులు సదా నందం, రవీందర్, లక్ష్మయ్య, సంపత్, అనీల్, సునీల్, శ్రీను పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ


రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకొని తరించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.


కూనారం రైల్వే గేటు వద్ద నిలిచిన వాహనాలు

గేటు పడితే.. గంట ఆగాల్సిందే..

- నత్తనడకన కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పెద్దపల్లిటౌన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి పట్టణంలోని కూనారం క్రాస్ రోడ్డులోగల రైల్వే క్రాసింగ్ వద్ద చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తి కావాల్సి ఉండగా, మరో ఏడాదైనా పనులు పూర్తయ్యే అవకాశాలు కనబడడం లేదు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 2022లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 119 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరుచేశాయి. అదే ఏడాది సెప్టెంబర్‌లో పనులకు టెండర్లు దాఖలు కాగా, అదే నెలలో ఒప్పందాలు కుదిరాయి. అక్టోబరు 10న రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. మొదట్లో పనులు వేగంగా జరిగినా ఆ తర్వాత పనుల్లో వేగం మందగించింది. సికింద్రాబాద్-నుంచి న్యూఢిల్లీ వరకు గల అతిపెద్ద రైల్వేలైన్ పెద్దపల్లి గుండా పోతున్నది. ఈలైన్‌లో అనేక ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్, ప్యాసింజర్ తో పాటు గూడ్స్ రైళ్లు నడుస్తుంటాయి. దీంతో చీటికి, మాటికి గేట్లు పడుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రైల్వే గేటు పడిందంటే గంటకు పైగా వేచి చూడా ల్సిన పరిస్థితి నెలకొంది. మూడు నుంచి ఐదు రైళ్లు వెళితే గానీ గేటు తెరవకపోవడంతో ఉద్యోగస్థులు, విద్యార్థులు, రైతులు, రైతు కూలీలు, ఆటో డ్రైవర్లు సమయానికి చేరుకోక నిత్యం అవస్థలు పడు తున్నారు. 2022లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు మొద లైనప్పటికి ఇప్పటికి పూర్తి కాకపోవడంతో ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. కూనారం రోడ్డు రైల్వే ట్రాక్ గుండా నిత్యం వేలాది వాహనాలు నడుస్తుం టాయి. దీనికి తోడు మానేరు వాగుపై గుంపుల-తనుగుల మధ్య ఒక వంతెన, హుస్సేనిమియా వాగుపై చిన్నరాతుపల్లి-పెద్దరాతుపల్లి మధ్య మరో వంతెన, కూనారం వద్ద మరో బ్రిడ్జి నిర్మించడంతో ఈ దారిగుండా వాహనాల రాకపోకల సంఖ్య పెరిగింది. మంథని వరంగల్, జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్‌లకు దూరభారం తగ్గడంతో అన్ని రకాల వాహనాలు ఈ దారిగుండా వెళ్తున్నాయి. గేటు పడిన తరువాత చాలాసేపటి వరకు తెరుచుకోకపోవడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు వేచిచూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఈదారి గుండా వెళ్లే ప్రయా ణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులు, గర్భిణులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. పాఠశాలలకు, కాలే జీలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక పోతున్నారు. ఉద్యోగులు సరైన సమయానికి చేరుకోక పోవడంతో గైర్హాజరు పడుతోందని వాపోతున్నారు. గ్రామాలకు నడిచే రూట్, షటిల్ బస్సులు సరైన ట్రిప్పులు వేయకపోవడం వల్ల ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. బ్రిడ్జి నిర్మాణం పనులు నడిచేచోట తాత్కాలిక రోడ్డు వేయక పోవడంతో గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా బ్రిడ్జి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

రోజులో రెండు ట్రిప్పులు పడడం లేదు..



ఎప్పుడు గేటు పడుతుండడంతో తెలియడం లేదు. రోజుకు రెండు ట్రిప్పులు పడుడే కష్టంగా మారింది. కుటుంబ ఖర్చులు వెళ్లదీయడం కష్టంగా మారింది. వెంటనే బ్రిడ్జి పనులు పూర్తిచేయాలి.

- కారుపాకల రాజేంద్ర ప్రసాద్, వెన్నంపల్లి, ఆటో డ్రైవర్

పెద్దపల్లి రావాలంటే గేటుతో ఇబ్బంది..



వ్యవసాయ పనుల అవసర నిమిత్తం పెద్దపల్లికి రావాలంటే రైల్వే గేటు తల నొప్పిగా మారింది. రోజంతా ఇటే గడిచిపోతుంది. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి.

- దామ కనుయ్య, హన్మంతునిపేట, రైతు

ఖనివాసులకు జాతీయస్థాయి అవార్డులు


అవార్డు అందుకుంటున్న ఎండి ఇబ్రహీం

కోల్‌సిటీటౌన్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో శుక్రవారం జరిగిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో గోదావరిఖనికి చెందిన స్వచ్ఛంద సంఘాల బాధ్యులు ఈదునూరి శంకర్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఆడిటర్ ఎండీ ఇబ్రహీంలు జాతీయ అవార్డులు అందుకున్నారు. ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ న్యూఢిల్లీ, అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ఈదునూరి శంకర్ అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డు, ఇన్‌కమ్ ట్యాక్స్ ఆడిటర్ ఎండి ఇబ్రహీం అంబేద్కర్ నేషనల్ ఎక్సెలెన్సీ అవార్డులను నేషనల్ కమిషన్ ఫర్ మైనార్టీస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మెంబర్ రించన్ లామో, మాజీ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మీనాక్షి లేకి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

సీఎంకప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం


సంజన

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సీఎంకప్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లాకు చెందిన సంజన బంగారు పతకాన్ని సాధించింది. గత నెల 31 నుంచి ఈ నెల 2 వరకు హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో నిర్వ హించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 55 కిలోలలోపు కేటగిరిలో కరీంనగర్ జీఆర్ఆర్ కరాటే అకాడమీకి చెందిన సంజన పాల్గొని బంగారు పతకం సాధించిందని జీఆర్ఆర్ కరాటే అకాడమీ కోచ్ గౌరు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పతకం సాధించిన సంజనను జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి వి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కోచ్ రాజిరెడ్డి అభినందించారు.

ప్రశాంతంగా సీడీపీవో పరీక్ష


అభ్యర్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

రామగిరి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో టీజీ పీఎస్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం సీడీపీవో ఉద్యోగాలకు నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం, సాయంత్రం రెండు పేపర్లకు జరిగిన పరీక్షలో 100 మంది అభ్యర్థులకు 52 మంది హాజరైయ్యారు. అందులో 48 మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరం లోనికి అనుమతించారు. పరీక్ష నిర్వహణను ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ రామచందర్‌రావు పర్యవేక్షించారు.

కల్లు గీత కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

పాలకుర్తి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): తాతముత్తాతల నుంచి తాటి, ఈత చెట్లను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కల్లు గీత కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని లక్ష్మీపురం, కన్నాల, రాణాపూర్, ఎల్కలపల్లి గేట్ గ్రామాలకు చెందిన గౌడ కుల సంఘాల నాయకులు కుటుంబసభ్యులతో కలిసి ఎన్టీపీసీ యాజమాన్యం నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్, బూడిద ప్లాంట్ల వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన పుట్ట మధు, తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లయ్యలు మాట్లాడారు. నాలుగు గ్రామాలకు చెందిన వేలాది ఈత చెట్లను ఎన్టీపీసీ యాజమాన్యం రాత్రికి రాత్రి తొలగించి గౌడ కులస్తులను కులవృత్తికి దూరం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం తాటి ఈత చెట్లను తొలగించడం మానుకోవాలని, గీతకార్మి కులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి కార్యదర్శి ఎరుకల రాజయ్య, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు బిందె నాగభూషణం గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజన్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



వంటావార్పు కార్యక్రమంలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- రీచ్ ఏర్పాటైనా నిబంధనల అమలులో జాప్యం
- జరిమానాల విధింపులో మీనమేషాలు
- సిరికొండ - తక్కళ్లపల్లి వాగులో ఇసుక మాఫియా ఇష్టారాజ్యం

కథలాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తక్కళ్లపల్లి-సిరికొండ పెద్దవాగులో ఇసుక మాఫియా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రీచ్ ఏర్పాటుకు నిర్ణయించింది. సర్కారు ఆదాయానికి గండి పడుతుందనే ఉద్దేశ్యంతో మైనింగ్ అధికారులతో సర్వేలు చేయించి రీచ్ మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు వేస్తూ పలు నిబంధనలు విధించారు. అయితే ఆ నియయ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోగా తమ ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేస్తున్నారు.


తక్కళ్లపల్లి వాగులో ఇసుకను తోడుతున్న అక్రమార్కులు

● నిబంధనల అమలులో జాప్యమెందుకో?

రీచ్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వచ్చిన క్రమంలో ఇసుక రవాణాదారులతో రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా అవగాహనా సమావేశం ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌లో ట్రాక్టర్ల వివరాలను నమోదు చేసుకోవాలని లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల మేరకు వారికి రవాణాకు అవకాశం ఇస్తామని వివరించారు. అయితే ట్రాక్టర్ యజమానులు అందుకు విముఖత చూపి పాత విధానం ప్రకారం డీడీలు చెల్లిస్తామంటూ అధికారులకు చెప్పారు. కాగా ఉన్నతాధికారులు ఆ పద్ధతికి అంగీకరించడం లేదని తెలిసింది. స్థానిక అధికారులు ఎలాంటి నిబంధనలు అమలు చేయక పోవడం వల్ల రాత్రింబవళ్లు యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లోని పలు ప్రదేశాల్లో ఇసుకను నిల్వచేసి నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి వంటి పట్టణాలకు టిప్పర్లు, లారీల్లో రాత్రివేళల్లో తరలిస్తున్నారు. గంభీర్‌పూర్, తాండ్ర్యాల, పోసానిపేట వాగులో ఏకంగా జేసీబీలు ఏర్పాటు చేసుకుని లారీలతో కొడిమ్యాల, రుద్రంగి, బీమారం మండలాలకు పగటి వేళల్లోనే తరలించుకు పోతున్నారు. ప్రవహిస్తున్న నీటిలో బ్లేడ్ ట్రాక్ట ర్లతో నిరంతరం తోడుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. రెవెన్యూ, పోలీసులు పది రోజుల కిందట రాత్రివేళల్లో దాడులు నిర్వహించగా ఆరు ట్రాక్టర్లను పట్టుకున్నారు. బొమ్మెనలో పలు చోట్ల నిల్వ ఉన్న డంపులను పట్టుకుని అక్క డికక్కడే టెండర్‌వేసి విక్రయించారు. పట్టుకున్న ట్రాక్టర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉంచగా నేటికీ జరిమానా విధించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రీచ్ నిబంధనలు పాటిస్తారా లేక పాత విధానంలో డీడీలతో ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తారా అనే విషయం చర్చనీయాంశంగా మారింది.



అధికారులు పట్టుకున్న ట్రాక్టర్లు

పార్టీకి ప్రజాసంఘాలే పట్టుకొమ్మలు

భగత్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలే పట్టుకొమ్మలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ శాసనసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జిల్లా కార్యవర్గ, ప్రజాసంఘాల సంయుక్త సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంఘాలను బలోపేతం చేసే లక్ష్యంగా పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు. సీపీఐ వందేళ్ల చరిత్రలో పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించామన్నారు. వర్గ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక, కర్షక, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ముందుండి పోరాటాలు నిర్వహించేది సీపీఐ మాత్రమే అన్నారు. పార్టీ అభ్యున్నతి, బలోపేతం కోసం ప్రజాసంఘాల నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాసంఘాల బాధ్యులు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్ నాయకులు అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ, టేకుమల్ల సమ్మయ్య, ప్రజా సంఘాల ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

ఏపీవెటా ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రానున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా తెలంగాణ ఆర్ట్, ఫిజికల్, వర్క్, ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీవెటా) ఆధ్వర్యంలో సంక్రాంతి చిత్రాల సంబరాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలను ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్నామని ఏపీవెటా అధ్యక్షులు తాడూరి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ పోటీల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేవారు ఏ4 సైజ్ పేపర్‌పై చిత్రం గీసి ఈ నెల 10వ తేదీలోపు ఏపీవెటా కార్యాలయం, ఇంటి నెం. 2-7-146, బస్టాండ్ పక్కన, కళాభారతి ఎదురుగా, కరీంనగర్ అనే చిరునామాకు నేరుగా గాని, పోస్టులో గాని పంపించాలని తెలిపారు. వివరాలకు 9849302904 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

సావిత్రీబాయి పూలే పోరాటం స్ఫూర్తిదాయకం


వేడుకలను ప్రారంభిస్తున్న సిబ్బంది

గణేశ్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీ బాయి పూలే పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్‌కుమార్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను శాతవాహన విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉమేష్‌కుమార్ హాజరయ్యారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉన్నారంటే అది సావిత్రీబాయి పూలే చేసిన కృషి ఫలితమేనని అన్నారు. ఆచార్య సుజాత మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, విద్య కోసం సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మనోహర్, విశ్వవిద్యాలయ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ, ఉమెన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, సైన్స్‌కళాశాల ప్రిన్సిపాల్ జయంతి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్ తదితరులు పాల్గొన్నారు.



● రేపు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహణ
● సిరిసిల్ల పట్టణం మెహెర్‌నగర్‌లో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఏర్పాట్లు
● ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం ● మహిళలందరికీ ఆహ్వానం
● చుక్కల ముగ్గులకు ప్రాధాన్యం ● నగదు బహుమతులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)
సంక్రాంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించనున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు, గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్‌వారి సెల్సియా (టెండ్రీమహిళల ఇన్నర్‌వేర్), ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక స్పాన్సర్స్‌గా ఉన్న సిరిసిల్ల పట్టణం మెహెర్‌నగర్‌లోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ముగ్గుల పోటీలను పలువురు ప్రముఖులు ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ కింద విజేతలను ఎంపిక చేస్తారు. ఇందులో ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేలు అందజేస్తారు. వయోబేధం లేకుండా మహిళలందరూ పోటీల్లో పాల్గొనవచ్చు. ఇతర వివరాలకు 9533131413, 9290090776 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చు. పోటీలో పాల్గొనదలచిన మహిళలు పేర్లను నమోదు చేసుకోవాలి.

పోటీ నిబంధనలు
- మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. చేతితో మాత్రమే వేయాలి పరికరాలు ఉపయోగిస్తే మార్కులు కట్ చేస్తారు. జల్లెడ మాత్రం అనుమతిస్తారు.
- ముగ్గులు, ముగ్గుకు కావాల్సిన రంగులు, పువ్వులు ఇతర సామగ్రి పోటీలో పాల్గొనే వారే వెంట తెచ్చుకోవాలి.
- ముగ్గులో ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి.
- ముగ్గు వేయడానికి రెండు గంటలు గరిష్ట సమయం.
- ముగ్గుల్లో గొబ్బెమ్మలు, బతుకమ్మ వంటివి అమర్చవచ్చు. ఇతర వస్తువులు ఎక్కువగా అమర్చకూడదు.
- ముగ్గుకు అదనపు అందం ఇవ్వడానికి వస్తువులను వాడాలి తప్ప అవే ప్రధాన అంశాలు కాకూడదు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేస్తున్న డీఐఈవో శ్రీనివాస్


మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న సభ్యులు


వేములవాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆధునిక విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సెస్ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు డీఐఈవో శ్రీనివాస్‌తో కలిసి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వనజాకుమారి పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్, శివనగర్, నెహ్రూనగర్, గీతానగర్, పెద్దూర్‌లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ప్రధానోపాధ్యాయిని భాగ్యరేఖ పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణంలో అఖిలభారత మహిళా సమాఖ్య సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. శివనగర్ కుసుమ రామాయ్య బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విగ్రహానికి ఐద్వా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి విమల, జిల్లా అధ్యక్షురాలుసూరం పద్మ, సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, అన్నల్‌దాస్ గణేష్ పాల్గొన్నారు.

సిరిసిల్ల పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కళాచక్రపాణి మాట్లాడారు. సామాజిక అంశాల పట్ల చైతన్య పరుస్తూ మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అన్నారు. బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, కేడీసీసీ డైరెక్టర్ వీరబత్తిని కమలాకర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి, టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీన్, గ్రంథాలయం జిల్లా మాజీ చైర్మన్ శంకరయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● అణగారిన వర్గాల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మాండ్లు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని బీసీ భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్‌యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

● ఏఐఎస్ఎఫ్ జిల్లా మహిళా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, నాయకులు భరత్, చరణ్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ దేవరాజం, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే విగ్రహాలు, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, తహసీల్దార్ రామచంద్రం, ఎంపీడీవో సత్తయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం సారంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజేష్ ఆధ్వంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షడు సావనపల్లి బాలయ్య ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు వెంగళ శ్రీనివాస్, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ బుచ్చగారి రాకేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పాఠశాలల్లో, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్శహనుమాన్లు నివాళులు అర్పించారు. ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ఆనందం నరసయ్య, నాయకులు పాల్గొన్నారు

వేములవాడ: తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం వేములవాడ పట్టణంలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిక సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకల్లో కన్వీనర్ నరేందర్, కౌన్సిలర్ మారం కుమార్, సత్తయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోశెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

చందుర్తి: సావిత్రిబాయి జయంతిని చందుర్తి మండల కేంద్రంతోపాటు, మల్యాల, సనుగుల, ఎనగల్ గ్రామాలలోని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మం డల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలో, యూత్ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు.


సిరిసిల్లలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మహిళా సంఘాల బాధ్యులకు శిక్షణ

సిరిసిల్ల రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర జిల్లా సమాఖ్య కార్యాలయంలో బైలా ఉప విధులపై మహిళ సంఘాల బాధ్యులకు శుక్రవారం శిక్షణ అందించారు. డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్‌రావు, సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కార్యదర్శి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

సిరిసిల్ల రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో హరిహరిపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కన్నుల పండువగా సాగింది. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన సిరిసిల్ల అయ్యప్ప అలయం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు, అయ్యప్ప దీక్షదారుడు బొమ్మెన గోపాల్ రావు పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. గురుస్వామి రాచ విద్యాసాగర్‌స్వా ప్రత్యేక పూజలు చేశారు. ామంలో గురుస్వాములు దుబ్బ విశ్వనాథం, బల్కి రమేష్‌పూజారి, గురుస్వాములు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ఇల్లంతకుంట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) మండలంలోని సోమారంపేట గ్రామ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంటును సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్డీవో శేషాద్రి ఉత్తర్వులు జారీ చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పనులలో అక్రమాలతోపాటు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడనే గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు, తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. 14 రోజులలో పూర్తిస్థాయిలో సమాధానం ఇవ్వాలని, లేని పక్షంలో రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అధికారపార్టీ నాయకులే ధర్నా చేస్తారా?

ఇల్లంతకుంట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లంపట్ల గ్రామాన్ని కేంద్రంగా సహకార సంఘంగా చేయాలని అధికారపార్టీ నాయకులే ధర్నా చేస్తారా అని మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయనర్సింహరెడ్డి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై ఒత్తిడి చేయాల్సిన నాయకులు ప్రతిపాదనలు పంపే సమయంలో ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. వల్లంపట్ల గ్రామాన్ని వెంటనే సహకార సంఘంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయినులకు సన్మానం

ముస్తాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బందనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయినులను శుక్రవారం సన్మానించారు. మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఏకలవ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర సావిత్రి, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్‌రావు, మాజీ ఉపసర్పంచ్ చాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఎల్లారెడ్డిపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాలని కోరుతూ ఎంఈవో కృష్ణహరికి వినతి పత్రం అందజేశారు. నాయకులు రాములు, బాల్‌రెడ్డి, నవాబ్ ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల గుర్తులు వచ్చేశాయ్

(5వపేజీ తరువాయి)

పురుషులు 1,52,942 మంది ఉండగా ఈ సారి 14,744 మంది పెరిగారు. మహిళలు గత ఎన్నికల్లో 1,59,535 ఉండగా ఈ సారి 19,018 మంది పెరిగారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహిళల ఓట్లే కీలకం కానున్నాయి. పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. తుది ఓటరు జాబితా ప్రకారం 3,46,259 మంది ఓటర్లు ఉండగా ఇందులో మహిళలే 1,78,553 మంది ఉన్నారు. పురుషులు 1,67,686 మంది ఉన్నారు. మహిళలే అధికంగా 10,867 మంది ఉన్నారు. దీంతో మహిళల ఓటింగ్ అభ్యర్థుల గెలుపుపై ప్రభావం చూపే పరిస్థితులు ఉన్నాయి.

రిజర్వేషన్ల ఖరారుతోనే ఎన్నికలు

ప్రభుత్వం జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించడంతోపాటు సర్వే కూడా చేపట్టింది. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. బీసీ జనాభా లెక్కలు తేలిన తరువాత ఎన్నికల ప్రక్రియ మొదలు కానుంది. సంక్రాంతి తరువాత ఎన్నికలు ముందుకొస్తాయని భావిస్తున్నారు. జిల్లాలో 219 సంవత్సరంలో మూడు విడతల్లో 255 గ్రామ పంచాయతీలు 2240 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించారు. 255 సర్పంచ్ స్థానాల్లో 126 జనరల్ కాగా 129 మహిళలకు కేటాయించారు. 115 జనరల్ స్థానాల్లో మహిళలకు 58 కాగా 57 జనరల్‌కు కేటాయించారు. 25 గిరిజనులకు ముందే రిజర్వ్ చేయగా ఆ స్థానాల్లో 13 మహిళలకు, 12 జనరల్ ఉన్నాయి. మరో 6 రిజర్వ్ స్థానాల్లో 3 మహిళలకు, 3 జనరల్‌కు కేటాయించారు. ఎస్సీలకు 52 కేటాయించగా 26 జనరల్ 26 మహిళలకు ఉన్నాయి. బీసీలకు 57 కేటాయించగా మహిళలకు 29, జనరల్‌కు 28 ఉన్నాయి. ఈ సారి రిజర్వేషన్ల ప్రక్రియలో మార్పులు వస్తాయని భావిస్తున్నారు. 2018లో రూపొందించిన పంచాయతీరాజ్ చట్ట సవరణలో 34 శాతం నుంచి 23 శాతానికి బీసీ రిజర్వేషన్లు తగ్గించారు. దీనిపై హైకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. ప్రస్తుతం 50 శాతం రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితి ఉండడంతో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. 44 శాతం పోను మిగిలిన 6 శాతం బీసీలకు కేటాయిస్తారని భావిస్తున్నారు. బీసీలకు 6 శాతం కేటాయిస్తే ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల స్థానాలు మారనున్నాయి. మరోవైపు గ్రామ పంచాయతీ ఎన్నికల సందడితో ఆశావహుల రాజకీయాలు కూడా మొదలయ్యాయి.

వల్లంపట్ల సహకార సంఘం ఏర్పాటు చేయాలి

ఇల్లంతకుంట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లంపట్ల గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని సహకార సంఘం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు రాస్తారోకో చేపట్టారు. మండలంలో కందికట్కూర్, పెద్దలింగాపూర్ సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుసుకున్న గ్రామస్థులు శుక్రవారం గ్రామంలో ఆందోళనకు దిగారు. పెద్ద గ్రామమైన వల్లంపట్లను కాదని ఇతర గ్రామాలను సహకార సంఘాలుగా ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. గ్రామంలో ఎక్కువ మంది రైతులు ఉన్నారని, సంఘం ద్వారా రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య ఎక్కువేనని అన్నారు. అధికారులు పునరాలోచన చేయాలని, వల్లంపట్లను సహకార సంఘంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో జిల్లా సహకార సంఘం అధికారికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఎలగందుల ప్రసాద్, ప్యాక్స్‌డైరెక్టర్ కట్ట సుధాకర్‌రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ గజ్జల రాజశేఖర్, మాజీ సర్పంచ్‌లు మ్యాకల శ్రీనివాస్, కట్ట గురువారెడ్డి, నాయకులు నాయిని రమేష్, నేరెళ్ల విజయ్, కట్ట నర్సింహరెడ్డి, అనీల్‌కుమార్, రవి, బోయిని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


వల్లంపట్లలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

కంది సాగుతో అధిక లాభాలు

తంగళ్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): వర్షాధార పంట కంది సాగు చేసి అధిక దిగుబడి పొందవచ్చనని తంగళ్లపల్లి మండలం జిల్లెల శివారులోని బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిరూపించారు. అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలు, యాజమాన్యంతో పంట సాగు చేసి ఎకరానికి 8 క్వింటాళ్ల దిగుబడిని సాధించవచ్చని రైతులకు సూచిస్తున్నారు. ఎండు తెగులును, పంట పరిపక్వ దశలో నీటి ఎద్దడి తట్టుకునే సామర్థ్యం కలిగిన కందిని రైతులు సాగు చేయాలన్నారు. కళాశాల విద్యార్థులు ఒక ఎకరానికి మూడు కిలోల చొప్పున విత్తనాలను ఉపయోగించి దిగుబడి సాధించారు. కంది పంట విత్తనశుద్ధి ప్రాముఖ్యత, ఎరువులు వాడే పద్ధతి తదితర విషయాలను విద్యార్థులు అనుభవ పూర్వకంగా వివరించారు. అనుభవ పూర్వక అభ్యాసన కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీదేవి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వాణి, కార్యనిర్వహణ అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌బాబుతో పాటు ఫైనల్ ఇయర్ విద్యార్థులు వెంకటేష్, విక్రమ్, నవ్య, స్రవంతి, కోమలి, సదాఫీ పర్వీన్ పాల్గొన్నారు.

ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ కుమార్


ప్రశాంత్ కుమార్‌ను అభినందిస్తున్న న్యాయమూర్తి లక్ష్మణాచారి


వేములవాడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ సబ్ కోర్టు ఏజీపీగా న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు లక్ష్మణాచారి, జ్యోతిర్మయి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం తదితరులు అభినందించారు. న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, అవధూత రజినీకాంత్, విద్యాసాగర్ రావు, రేగుల దేవేందర్, లింగాల నారాయణరావు, కొడిమ్యాల పురుషోత్తం, ఐలినేని కిషోర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

25వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలు

సిరిసిల్ల కలెక్టరేట్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ ఎదుట తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ఉద్యోగులు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇప్పపూల దేవేందర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం

గంభీరావుపేట జనవరి 3 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్‌ను హజ్రత్ మీరా శేకాద్రి దర్గా ముత్తావలి అబ్దుల్ రహీం ఆహ్వానించారు. హైదరాబాద్‌లో అజ్మతుల్లాను శుక్రవారం కలిశారు. ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.


హుస్సేన్‌ను ఆహ్వానిస్తున్న రహీం

జడ్పీ సీఈవోను కలిసిన మినిస్టీరియల్ ఉద్యోగులు

సిరిసిల్ల రూరల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యనిర్వహణ అధికారి వినోద్‌కుమార్, డిప్యూటీ సీఈవో గీతాను పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగులు మార్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం బాధ్యులు వంగ సుధాకర్, మహమ్మద్ షఫీయొద్దీన్, పాపారావు, రమేష్, వెంకటరమణ, కుమార్, మధు, అకాష్, అయేషా, రామస్వామి పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ పరిధిని రూ.6000 నుంచి రూ.10,000 వరకు పెంపుపై హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా కిసాన్ మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడిపై ఫిర్యాదు

తంగళ్లపల్లి, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఇస్లాం మతాన్ని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడని సిరిసిల్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌పై తంగళ్లపల్లి మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఎండీ హమీద్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. పోస్టులు మనోభావాలను కించపరిచే విధంగా ఉన్నాయని శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

రుద్రంగి ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

రుద్రంగి, జనవరి 3ఆంధ్రజ్యోతి): రుద్రంగి ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యాడపు ఆంజయ్య, ఉపాధ్యక్షుడిగా పోగుల మోహన్, ప్రధాన కార్యదర్శిగా కుర్మచలం సత్యనారాయణ, కోశధికారి ఆకుల గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా సంయుక్త కార్యదర్శి ఎలిగేటి సూర్యకిరణ్, దేశవేణి దర్మేందర్, బింగిశెట్టి వేంకటేష్, సుడిగెపు పర్షరాములు, ఎలిగేటి ప్రదీప్, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను రూపుమాపుదామని, ఆపరేషన్ స్మైల్-11ను విజయవంతం చేయాలని అన్నారు. బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఎప్పటిలాగే ఈ ఏడాది నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ - 11ను ప్రతీ ఒక్కరు విజయవంతం చేయాలన్నారు. పక్కా ప్రణాళికతో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదన్నారు. క్షణికావేశంలో పిల్లలు చిన్నచిన్న విషయాలకే తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో చేర్పిస్తున్నారన్నారు. అలాంటివారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని, గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్‌లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. తప్పిపోయిన పిల్లలను వెతికి దర్పణ్ అప్లికేషన్ ద్వారా గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపర్చాలన్నారు. వారిని తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలన్నారు. భిక్షాటన చేస్తున్న వారిని, బాలకార్మికులను గుర్తిసే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 112 నంబర్లలో ఫిర్యాదు చేయాలన్నారు. దీనిపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. సిరిసిల్ల, వేములవాడ డివిజన్‌ల స్థాయిలో ఒక ఎస్ఐ, ఒక మహిళా పోలస్ అధికారి నలుగురు సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో నెల రోజుల పాటు విస్తృతంగా పర్యటిస్తారన్నారు. ప్రధానంగా ఇటుక బట్టీలు, వివిధ రకాల పరిశ్రమలు, బస్ స్టేషన్‌లు, ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద పరిశీలించాలన్నారు. స్కూల్స్‌కు వెళ్లకుండా వివిధ కారణాలతో డ్రాప్ అవుటైన పిల్లల తల్లిదండ్రులకు నచ్చచెప్పి తిరిగి పాఠశాలకు పంపే ఏర్పాటు చేయాలన్నారు. బాలకార్మికులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కమటం అంజయ్య, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రజిత, ఎస్ఐ రమేశ్, షీటీం ఏఎస్ఐ ప్రమీల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

సంక్షిప్తంగా

● వేములవాడ రూరల్: ఇటీవల అనారోగ్యంతో మరణించిన హనుమాజీపేటకు చెందిన సెస్ లైన్మెన్ ఆడెపు అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు.

● ఇల్లంతకుంట: మండలంలోని యాదవనగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లవేణి రమేష్‌ను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించారు. రమేష్ తల్లి బాలవ్వ అనారోగ్యంతో మృతి చెందారు.

● ముస్తాబాద్: ముస్తాబాద్ జాతీయ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా శీల ప్రశాంత్ నియా మకమయ్యారు. జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ శుక్రవారం ఉత్తర్వులను విడుదల చేశారు.

● వీర్నపల్లి: వీర్నపల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభ పరీక్షలో గర్జనపల్లి జిల్లా స్థాయికి ఎంపికయారని ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్) వీర్నపల్లి మండల కన్వీనర్ కనకరాజు శుక్రవారం తెలిపారు.

●వేములవాడ: పట్టణంలోని సాయినగర్ చెందిన కొప్పు సుధాకర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.